
ప్రజాశక్తి
గురువారం 10 జులై 2025 5
శ్రీ సత్యసాయి



జిల్లా అభివృద్ధికి ఊతం ఇచ్చేరా.?

◆ పర్యాటకం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు చేయూత అవసరం

◆ ముఖ్యమంత్రి పర్యటనపై అందరి ఆశలు





సార్వత్రిక సమ్మెకు మద్దతుగా హిందూపురంలో కార్మిక సంఘాల నిరసన ప్రదర్శన

కార్మిక గర్జన...!

◆ జిల్లాలో సార్వత్రిక సమ్మె విజయవంతం

◆ కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసనాగ్రహం

◆ అన్ని మండలాల్లో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు

◆ సమ్మెలో బ్యాంకులు, ఎల్ఐసి, ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు

◆ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై సర్వత్రా ప్రజల కన్నెర్ర

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున నిరసనాగ్రహం వ్యక్తం అయ్యింది. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై జనం కన్నెర్ర చేశారు. కార్మిక చట్టాలను నీరుగారుస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె జిల్లాలో పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యింది. కార్మిక, రైతుసంఘాల పిలుపు మేరకు చేపట్టిన సమ్మెలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు పలికారు. అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో కార్మికులు రొడ్డెక్కి ప్రదర్శనలు చేయడంతో ఆ ప్రాంతాలు ఎర్రజెండాలతో అరుణారుణమయ్యాయి. నిరసన ప్రదర్శనల్లో కేంద్రం తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ముక్తకంఠంతో నినదించారు. కార్మిక వ్యతిరేక విధానాలు మార్చకోకపోతే కార్మిక వర్గం ఆగ్రహానికి గురికాక తప్పదని మోడీ ప్రభుత్వాన్ని సార్వత్రిక సమ్మె సాక్షిగా హెచ్చరించారు.

ప్రజాశక్తి-హిందూపురం

కార్మిక సంఘాల ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతంగా ముగిసింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు, వైఎస్‌ఆర్‌టియు, బ్యాంక్ ఉద్యోగ సంఘాలు, మున్సిపల్, మెడికల్, గ్రామ పంచాయతీ కార్మికులు, స్కీం వర్కర్‌ల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. హిందూపురంలో జరిగిన భారీ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, టీలా అధ్యక్షులు రవి కమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్మిక వర్గం హక్కులను కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు, హక్కులు, 8 గంటలు పనిదినాలను మోడీ ప్రభుత్వం కార్మిక కోడ్‌ల పేరుతో కాలరాసే కుట్ర చేస్తోందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులు లేకుండా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, పథకాల్లో పని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్లు, ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న వేతనాలు సరిపోక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. కార్మిక చట్టాలు మార్పు తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం మోడీ సర్కారు చేస్తోందన్నారు. విద్యుత్ ఛార్జీలు భారాలు వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఇది చాలదన్నట్లు స్మార్ట్ మీటర్లు బిగించి మరింత విద్యుత్ భారాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేసి ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. మోదీ సర్కార్ బాటలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పయనించి కార్మిక ద్రోహులుగా నిలుస్తున్నాయన్నారు. రైతులు పోరాట ఫలితంగా వెనక్కి తీసుకున్న చట్టాలను నేడు దొడ్డిదారిలో అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నారన్నారు. కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, ఎనిమిది గంటల పని హక్కు, సమ్మె హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుతాళ్లఉ హరించాలని చూస్తున్నాయని, దీనిని సమిష్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మిక చట్టాలను యథావిధిగా ఉంచి, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. స్కీం వర్కర్‌లందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, 8 గంటల పని విధానం కొనసాగించాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.



కదిరిలో ఎల్ఐసి ఉద్యోగుల నిరసన



సార్వత్రిక సమ్మెకు మద్దతుగా హిందూపురంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది నిరసన ప్రదర్శన

మరింత వార్త 6లో

ప్రశాంతి నిలయంలో రాజస్థాన్ గవర్నర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొనడానికి రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్ హరి భా కిషన్ రావు భాగ్డే ప్రశాంతి నిలయానికి మంగళవారం రాత్రి 9:30 గంటలకు చేరుకున్నారు. శాంతి భవన్ వద్ద జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పి వి. రత్న, ట్రస్టు సభ్యులు గవర్నర్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. గవర్నర్ బుధవారం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. గురువారం సాయి కుల్వంత్ హాలులో జరిగే గురుపౌర్ణమి వేడుకలలో పాల్గొంటారు. అనంతరం గురువారం సాయంత్రం ఇక్కడి నుంచి బెంగళూరు కు బయలుదేరి వెళ్లనున్నారు.

నేడు కేంద్ర గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి రాక

కేంద్ర గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పుట్టపర్తికి రానున్నారు. బుధవారం రాత్రి మంత్రి 9:45 గంటలకు ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు. గురువారం సాయి కులవంత్ హాలులో జరిగే గురుపౌర్ణమి వేడుకలలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు నుంచి 3 గంటల వరకు కలెక్టరేట్‌లో రాష్ట్రంలోని కరువు జిల్లాల కలెక్టర్లతో మంత్రి సమీక్ష నిర్వహించనున్నారు. 3:30 గంటల నుంచి పుట్టపర్తి అతిథిగృహంలో స్థానిక రైతులతో స్వయం సహాయక సంఘాల మహిళ ప్రతినిధులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మంత్రి బెంగళూరుకు కారులో బయలుదేరి వెళతారు.



తనపొలంలో వేసిన మట్టిని చూపుతున్న రైతు

రైతు పొలంలోకి హంద్రీనీవా మట్టి

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని సంజీవపల్లి గ్రామ పరిధిలో హంద్రీనీవా కాలవ పనులు జరుగుతున్నాయి. ఇందులో రాజేంద్ర నాయుడు పొలంలోనికి హంద్రీనీవా కాలవలో తీసిన మట్టిని వేశారు. దీంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టిని హద్దులు ప్రకారం కాకుండా ఇష్టం వచ్చినట్లు వేయడం వలన పంటసాగుకు వీలులేకుండా పోతోందని వాపోయారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరుతున్నాడు.

సత్యసాయి తాగునీటి పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

సత్యసాయి తాగునీటి పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 538 మంది పైగా కార్మికుల ఉన్నారనిమూడు నెలలుగా వేతనాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని నాయకులు చింతకాయల నరేష్ తెలిపారు. తమ సమస్యలను కొత్తచెరువుకు గురువారం వస్తున్న ముఖ్యమంత్రికి విన్నవిస్తున్నామని చెప్పారు.

ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-హిందూపురం

మహిళల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సంఘాల్లోని రిసోర్స్ పర్సన్ లకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజలి రెడ్డి, సునీత, నాగేంద్రమ్మ, రహమత్ బీ, నాగమణి, ఆయూబ్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, డైమండ్ బాబా, హనుమంతు, అంజి, ఇలియాజ్, శశికళ, మెప్మా టీఎంసీ గంగులయ్య, టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మెప్మా సిబ్బంది సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.



ట్యాబులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని అడ్డుకుంటాం

ప్రజాశక్తి - కొత్తచెరువు

ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని కలవనీయకపోవడం చాలా అన్యాయమని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి అన్నారు. గురువారం జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం ఇవ్వడానికే అనుమతించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్డీటీ పరిక్షన జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలతో మాత్రమే ఆర్డీటీ సమస్య చర్చిస్తారా అని ప్రశ్నించారు. బాధితులు,లబ్ధిదారులు ఎస్సీ ఎస్టీలతో అర్జీ స్వీకరిస్తే జరిగే నష్టమేమిటో చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ సమక్షంలో సేవ్ ఆర్డీటీ అంటూ వినతి పత్రం ఇవ్వాలనుకున్నామని ఆపాలని చూస్తే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకోవడానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సోదన పల్లి రామాంజనేయులు.ఎమ్మెస్ ఎఫ్ రవి. దళిత సమైక్య నారాయణ. సమతా సైనిక్ దళ్ సుగమంచి శ్రీనివాసులు.జై భీమ్రావు పార్టీ ఊటుకూరు నాగరాజు.అంబేద్కర్ సేన గోపాలకష్ణ,శశి ధర్.జేఏసీ నాయకులు రామకష్ణ.రాకెట్ల.సూర్యనారాయణ.నరేంద్ర.అనిల్.మూర్తి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం

ఎమ్మెల్యే పల్లె సింధూర



కరపత్రాన్ని మహిళకు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రతి విద్యార్థికి తల్లికి వందనం లబ్ధి చేకూరిందని శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి తెలిపారు. బుధవారం అమగొండ పాల్యం పంచాయతీలో ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో వైసీపీ పార్టీ నుంచి 25 కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, నాయకులు శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, కష్ణ బాబు, సర్పంచ్ శ్రీనివాసులు, గంగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివద్ధి సాధ్యమవుతుందని టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, నాయకులు పేర్కొన్నారు. 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారం పార్టీ మండల అధ్యక్షులు హెచ్ఎన్ రాము ఆధ్వర్యంలో రూరల్ మండలం మలగూరు పంచాయతీలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, శంకర్, రషీద్, బాబు రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామకష్ణ, చిన్న నరసింహులు, నరసింహాప్ప, రామచంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహులు , సూరి, చిన్నారెడ్డి, నరసింహులు, సర్పంచ్ లు మంజు, చిక్కిరప్ప, హనుమంతు, రామకష్ణ రెడ్డి, అంజి, ఆంజనేయులు, ప్రకాష్, మదన్ గోపాల్ రెడ్డి, అంజిన్ రెడ్డి,పాపన్న, బాబు, నారాయణప్ప, రామకష్ణ, అశ్వత, సత్య నారాయణ రెడ్డి, జయరాం రెడ్డి, సాయి, గోపాల్ రెడ్డి, ప్రకాష్, మలగూరు పంచాయతీ బూత్ కన్వీనర్లు మూర్తి, విష్ణు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డు లోని శ్రీకంఠపురంలో ఆ వార్డు కౌన్సిలర్ దుర్గా మంజుళ నవీన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దుర్గా నవీన్, సీనియర్ నాయకులు వడ్డే ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లింగప్ప, సునీల్, దుర్గా నాని, బూత్ ఇంచార్జు శివ, గోవింద, మల్లికార్జున, సికిందర్, అశోక్, రఫిక్, భాష, అబ్దుల్, ఫైరోజ్, మహేష్, వెంకటేష్, షాకీర్, సురేంద్ర, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి కేంద్రంగా ఏర్పాటైన సత్యసాయి జిల్లా అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. ప్రభుత్వం చేయూతనందిస్తే ఆ ప్రాంతం అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం నాడు కొత్తచెరువు పర్యటనలో జిల్లాకు ఏవైనా కొత్త వరాలు కురిపిస్తారా అని జిల్లావాసులు ఆశతో ఎదురు చూస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటై మూడేళ్లు దాటినా ఇప్పటికీ జిల్లా కార్యాలయాలకు ఎక్కడా సొంతభవనాలు లేవు. చాలీచాలని భవనాలతో అధికారులు కాలం వెల్లదీస్తున్నారు. జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా ఏటా రైతులకు నష్టాలే మిగిలుతున్నాయి. పాడి రైతుల పరిస్థితి ఇలానే ఉంది. వ్యవసాయం సన్నగిల్లడంతో గ్రామాల్లో చేసేందుకు పనుల్లేక చాలా మంది పక్క రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారు. జిల్లాలో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ ఉన్నా అందులో జిల్లా యువతకు లభిస్తున్న ఉపాధి నామమాత్రమే అని చెప్పాలి. ఇలాంటి పరిస్థితుల్లో యువతకు ఉపాధిని అందించే పరిశ్రమలు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సత్యసాయి విమానాశ్రయం అందుబాటులోకి తెస్తే మెరుగైన సౌకర్యాలు వనగూరుతాయి. ఇక్కడికి కేవలం 120 కిలోమీటర్ల దూరంలోనే బెంగళూరు నగరం ఎయిర్‌పోర్ట్ అందుబాటులో ఉన్నాయి. వీటిని దష్టిలో పెట్టుకుని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తే నిరుద్యోగ సమస్యతో పాటు వలసలను అరికట్టవచ్చని పలువురు అభిప్రాయ పడుతున్నారు. సత్యసాయి జిల్లాలో పర్యాటక రంగం అభివద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. అయితే గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఆదిశగా చేపట్టిన చర్యలు నామమాత్రమే. లేపాక్షి, పెనుకొండ, పుట్టపర్తి, కదిరి, కటారుపల్లి, తిమ్మమ్మ మర్రిమాను తదితర ప్రాంతాలను పర్యాటక అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రదేశాలన్నీ కలుపుతూ పర్యాటక అభివృద్ధి చేస్తే ఎంతోమందికి ఉపాధి కూడా కలుగుతుంది. జిల్లాలో 193 చెరువులు కృష్ణా జలాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యామలం చేస్తామని గతంలో పాలకులు హామీ ఇచ్చారు. ఈ హామీ నేటికీ పూర్తి స్థాయిలో అమలు జరగలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా ఈ చెరువులకు నీరు నింపడంతో పాటు మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లను పూర్తి చేయాల్సి ఉంది. గురువారం నాడు కొత్తచెరువు పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అభివృద్ధిపై స్పష్టమైన హామీలిచ్చి, నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

నేడు కొత్తచెరువుకు ముఖ్యమంత్రి

విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా హాజరు

కొత్తచెరువు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు గురువారం నాడు కొత్తచెరువులో పర్యటించనున్నారు. కొత్తచెరువు జూనియర్ కళాశాల మైదానంలో జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్(ఎంపిటిఎం)లో పాల్గొంటారు. ముఖ్యమంత్రి, మంత్రి రాక నేపథ్యంలో అధికారులు పర్యటన, సభ, తల్లిదండ్రులతో సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. కలెక్టర్ టిఎస్.చేతన్, ఎస్పీ.రత్నలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కళాశాల మైదానంలో సమావేశానికి స్టేజ్‌ని ఏర్పాటు చేశారు. సమావేశానికి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులకూ గురవకుండా పార్కింగ్, భోజన వసతి ఏర్పాట్లను చేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కొత్తచెరువులో ట్రాఫిక్‌ను మళ్లింపు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనలను అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ టిఎస్.చేతన్ ఆదేశించారు. బుధవారం ఆయన ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్ పర్యటన నేపథ్యంలో పుట్టపర్తి, కొత్తచెరువులో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ వి.రత్న తెలిపారు. ముఖ్యమంత్రి భద్రత ఏర్పాట్ల విధులకు వచ్చిన పోలీసు సిబ్బందితో బుధవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి పలు సూచనలు, సలహాలు చేశారు.

అంగన్వాడీ ప్రాజెక్ట్ కమిటీ రద్దు: సిఐటియు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

సత్యసాయి జిల్లా దర్మవరం అంగన్వాడీ ప్రాజెక్ట్ కమిటీని రద్దు చేసినట్లు సిఐటియు నాయకులు తెలిపారు, ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, కో కన్వీనర్ అయుబ్ ఖాన్ బుధవారం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొన్ని అనివార్య కారణాల వలన జిల్లా కమిటీ స్థానిక కమిటీ చర్చించి ధర్మవరంలోని అంగన్వాడి ప్రాజెక్టు కమిటీని రద్దు చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే నూతన ప్రాజెక్టు కమిటీని సిఐటియు ఆధ్వర్యంలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, హైదర్‌వలి,డి .చంద్రకళ, గంగరత్న, గోవిందమ్మ, వేదవతి, అరుణ యాదవ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా బెల్ట్ షాపులు రద్దు చేయాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

జిల్లా వ్యాప్తంగా బెల్ట్‌షాపులు రద్దు చేయాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పుట్టపర్తి పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆపార్టీ జిల్లా కార్యదర్శి మల్లెల గంగాధర్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మద్యం విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తున్నారని, వీటికి వీటికి విధానపరమైన గైడ్లైన్స్ లేవని స్పష్టమైన ఆదేశాలు లేవని వీటిని అరికట్టాలని కోరారు. ప్రభుత్వం లాటరీ పద్ధతి ద్వారా మండలానికి 2, 3 మద్యం దుకాణాలకు అనుమతి ఇస్తే ప్రస్తుతం వాటి ముసుగులో బెల్ట్ షాపులు వీధికి ఒకటి వెలిశాయన్నారు. దీంతో యువత తప్పు దోవ పడుతోందని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారుల పై ఉందని అన్నారు. వీటన్నింటినీ అరికట్టకపోతే రాబోయే రోజులలో దశల భారీగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి డివిజన్ కార్యదర్శి మున్నా, మండల కార్యదర్శి చంద్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర, నాయకులు శంకర్, కుళ్లాయప్ప, సత్యప్ప, నరసింహులు, శివమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణంలోని పుట్టపర్తి రహదారి లో గల షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం నిర్వహించే గురుపౌర్ణమి వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నటుల ఆలయ నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్, రామలింగయ్య లు మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఉదయం నుండి రాత్రి పదిగంటల వరకు భక్తులు బాబా వారిని దర్శనం చేసుకోవచ్చని తెలిపారు.అదేవిదంగా ఆలయంలో పేదలకు భక్తులకి కొన్ని సంవత్సరాలనుండి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు, ప్రతినెల రెండో బుధవారం ఉచిత కంటి వైద్య చికిత్సలను పేదలకు అందిస్తున్నట్లు చెప్పారు.



గురుపౌర్ణమికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి
www.prajasakti.com



కదిరిలో భారీ ర్యాలీ



ధర్మవరంలో నాయకులు, కార్మికుల ర్యాలీ



గోరంట్లలో మానవహారం

కదం తొక్కిన కార్మికలోకం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ధర్మవరం పట్టణంలో 350 మంది కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ కూడలిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ముందుగా ధర్మవరం సిఐటియు ఆఫీస్ వద్ద నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్ నందు బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.హెచ్.బాషా, సిఐటియు మండల కో కన్వీనర్ టి, అయూబ్ ఖాన్ ,డి చంద్రకళ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏ మారుతి ,పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా వాటర్ వర్కర్లకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని ,మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కు కనీస వేతనం అమలు చేయాలని కోరారు.కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను రద్దు చేసే వరకు సిఐటియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గు నాగరాజు, జయ ,అనిల్, ఏం బాబు, శ్రీనివాసులు ,నరసింహులు, కోటి, ఈశ్వరయ్య, నరేష్, ఖాదర్ బాషా, హరి, అరుణ, వేదవతి ,గంగా రత్న, చిట్టెమ్మ ,యాదవ్ వీధి సరస్వతి ,చౌడమ్మ, జయమ్మ, లక్ష్మీదేవి ,తదితరులు పాల్గొన్నారు.

పరిగి : బుధవారం చేపట్టిన సమ్మె పరిగిలో విజయవంతం అయింది. మండలంలో పనిచేస్తున్న అంగన్వాడీలు ఆశా వర్కర్లు పంచాయతీ కార్మికులు ఏకధాటిగా రోడ్డుపై రావడంతో కార్మికుల ర్యాలీకి అధికారుల సైతం జేజేలు పలికారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి వందల మంది మహిళలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు, మండల కార్యదర్శి శివకుమార్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రామాంజినమ్మ, సదాశివ పలువురు పాల్గొన్నారు.

గోరంట్ల : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పట్టణంలో ఆశా, అంగన్వాడీ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి తమ నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొండ వెంకటేష్ , మండల అధ్యక్షులు ముద్దల వెంకటరమణప్ప, మహబూబ్ బాషా, బాబాజాన్, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు ముంతాజ్, భాగ్యమ్మ, శబరీష్, సువర్ణ, శకుంతల, పద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : మోడీ అమలు చేస్తున్న కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా హిందూపురం పట్టణం, హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో బుధవారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక కార్మిక సమ్మె సూపర్ సక్సెస్ అయ్యింది. సీఐటీయూ, తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నుంచి వందలాది మంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ కదం తొక్కారు. స్థానిక ఇందిరా పార్కు నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, గాందిసర్కిల్, బెంగళూరు రోడ్డు, పరిగి బస్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. సర్కిల్ వందలాది మంది కార్మికులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ర్యాలీలో లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 8 గంటలు పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినదించారు. తూమకుంట పారిశ్రామిక వాడలో వందలాది మంది కార్మికులు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. మోడీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, టీలా అధ్యక్షులు రవి కమార్, ఎల్ఐసి, బ్యాంక్ యూనియన్ నాయకులు సంయుక్తంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ పట్టణ కన్వీనర్ రాము, కో కన్వీనర్ రామకష్ణ, మెడికల్ రీప్స్ యూనియన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రామ్మూర్తి, ఆశా వర్కర్స్ యూనియన్ మమతమ్మ, రాజమ్మ, సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి శ్రీరాములు, గణేషు, మూర్తి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అరుణ, సెక్టర్ లీడర్స్ శిరీష, నాగమ్మ, పద్మక్క, శైలజ, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, జగదీష్, ఉపాధ్యక్షులు చంద్ర, బాబయ్య, మహిళా నాయకులు కవిత, గంగరత్న, మహేశ్వరమ్మ, సుబ్బలమ్మ, ఆర్ ఎల్ ఎఫ్ యూనియన్ నుండి లక్ష్మీకాంతం, జై చంద్ర, మార్కెట్ హమాలిస్ ఇర్ఫాన్, రెహమాన్, అయ్యప్ప, హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ బి ప్రసన్నకుమార్, బాలకృష్ణ, రంగనాథ్, శశి కుమార్, రోల్‌వెల్, విప్రో, పవర్ గేర్ కార్మిక సంఘాల నాయకులు సుధాకర్, తిప్పేస్వామి, సత్యనారాయణ, హరీష్ రెడ్డి, పి బాబు, చిన్నపయ్య, శామ్యూల్, జగదీష్, అబ్రార్ తో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కార్మికులు, ఆశ వర్కర్లు తదితర కార్మికులు స్థానిక సిఐటియు నాయకులతో కలసి బుధవారం స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి సంత బజార్ ధనలక్ష్మి రోడ్డు మీదగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ శ్రీదేవి, కోకన్వీనర్ గాయత్రి, స్థానిక సిఐటియు నాయకులు నాగభూషణ, రంగప్ప, గోవిందప్ప, మండలంలోని ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : కార్మిక, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిఐటియు జిల్లా నాయకులు రామకృష్ణ తెలిపారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం అంగనవాడీ. ఆశా కార్యకర్తలు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి అంజి, మండల కార్యదర్శి ముత్యాలు, సిఐటియు నాయకులు శంకర్ రెడ్డి, బాషా, అంగనవాడీలు ఉమాదేవి, షర్మిల ,సరస్వతి, సుధా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలోని రోడ్లు భవనాలు అతిథిగృహం నుండి కాలేజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జివిఎల్ నరసింహులు, సాంబశివ, జగన్మోహన్, ముస్తాక్ అలీ, రామ్మోహన్, బాబ్జాన్, ఆంజనేయులు, అంగన్వాడి యూనియన్ నాయకులు మాబున్నీసా, లక్ష్మీదేవి, సుజాత, సువర్ణ, రామలక్ష్మమ్మ, శారద, భాగ్యమ్మ, చంద్రకళ, ఆశా యూనియన్ నాయకులు, అంజినమ్మ, రమాదేవి, గాయత్రి, గంగులమ్మ, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాల్, బాలకృష్ణ, జనార్ధన, రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, రఫీ, ఉదయ్, మహిళా సంఘం నాయకులు కాంతమ్మ, భారతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : లేబర్ కోడ్స్ తక్షణం రద్దు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు మండల కన్వీనర్ బాబావలి డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు కార్యాలయం నుంచి ఎస్ కే డి సర్కిల్, దర్గా సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారం ఏర్పడి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, బాబమ్మ, వెంకటేష్, రాజేశ్వరి, తిప్పన్న, మహబూబ్ బాషా, ఆరిఫ్, వెంకటేష్, నరసింహ, మా బున్నీసా, సావిత్రమ్మ, లలిత, అలివేలమ్మ, తులసి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు అనిమేటర్లు ఆయాలు కలిసి తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహదేవమ్మ,లక్ష్మీదేవి, ఆశా వర్కర్లు అంజమ్మ లక్ష్మీదేవి, ఆనిమేటర్లు, గంగభూషణ, సుజాత, సుందరమ్మ అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు ఆయాలు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుతో ధర్మవరం డిపోలో బుధవారం ఎర్ర బ్యాడ్జ్ లతో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగార్జున రెడ్డి, డిపో అధ్యక్ష కార్యదర్శులు తిరుమలేశు, ముస్తఫా, ఏ డి సి మల్లికార్జున, నాయకులు లక్ష్మన్న రామకష్ణ బాబు తదితరులు నిరసన తెలియజేశారు.

నల్లచెరువు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నల్లచెరువు మండల పరిధిలోని సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు రైతు సంఘం నాయకులు సమ్మెలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రామకృష్ణ, రైతు సంఘం నాయకులు శ్రీరాములు వెంకటస్వామి చంద్రశేఖర్ సిఐటియు నాయకులు మురాష సోము ఆశా వర్కర్లు సుజాత అమ్మాజీఅంగన్వాడీ కార్యకర్తలు పద్మావతి.సుజాత షర్మిల ఎ.పద్మవతి ధనమ్మ అనుషా నాగమణి పంచాయతీ కార్మికుల అంజి రఘుపతి గంగాదేవి మంజుల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

బత్తలపల్లి : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు-సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాసంతి, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, సీఐటీయు మండల కన్వీనర్ నరసింహులు పేర్కొన్నారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటియుసి, సిఐటియు, సీపీఐ అనుబంధ సంస్థలైన కార్మిక సంఘాలతో బత్తలపల్లిలో ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా నిల్చుకొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి గోగుల సన్నపెద్దన్న, వ్యవసాయ కార్మిక "సంఘం మండల కార్యదర్శి బత్తల నాగభూషణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ సత్యప్ప, సీపీఐ కార్యవర్గ సభ్యులు హమాలి వెంకటేష్.. వెంకటరాముడు, నారాయణ, కమీణా, రాందాసు, సత్యమయ్య, ప్రభావతి, అంగన్వాడీ టీచర్లు మాధవి,స్వప్నలత, పార్వతి, రజిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలోని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు అంగన్వాడి కార్యకర్తలు పంచాయతీ కార్మికులు తదితరులు ర్యాలీ ర్యాలీ నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ బాబురావుకు అందజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కేకే రాజారెడ్డి, ఖాదర్‌బాషా, అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు భారతి పంచాయతీ కార్మికులు యూనియన్ అధ్యక్షుడు అక్కులప్ప దాదాపు 100 మంది అంగన్వాడి కార్యకర్తలు పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

తలుపుల : అంగన్వాడి, ఆశ, పారిశుద్ధ కార్మికులు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ మీదుగా బస్టాండ్ ఆవరణమునకు చేరుకొని మానవహారంగా ఏర్పడినిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహబూబ్ బాషా, అంగన్వాడి యూనియన్ నాయకురాలు సుశీల, ఆశా వర్కర్ల యూనియన్ మహబూబ్‌బీ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వము ఇచ్చే పథకాలకు అర్హులుగా కల్పించాలని సిఐటియు నాయకులు రామకృష్ణ, బ్యాల్ల అంజి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిఐటియు అంగన్వాడి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. తహశీల్దార్ నరసింహులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, వెంకటేష్, సిద్దు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మనెమ్మ, అంగన్వాడి టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం రైతు సంఘం నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ఆటో కార్మికులు పంచాయతీ కార్మికులు తదితరులు ర్యాలీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నాగరాజు, బాలాజీ, అంగన్వాడి అధ్యక్షురాలు అరుణ, రైతు సంఘం నాయకుడు గంగిరెడ్డి దాదాపు 100 మంది కార్మికులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిపిఎం, సిపిఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి భారీ ర్యాలీ చేపట్టి ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ కార్యాలయాలను మూసివేయించి జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ శివన్న, రైతు సంఘం జిల్లా సభ్యులు వివి రమణ, సిఐటియు వేమన్న, సిపిఐ రెడ్డప్ప, చౌడప్ప యాదవ్, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలతో పాటు కార్మికులు కర్షకులు ప్రజలు పా,ల్గొన్నారు.

తాడిమర్రి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తాడిమర్రి మండలంలో మండల కేంద్రంలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పి నారాయణ, అంగన్వాడీ జయ ఆదెమ్మ, సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు యూనియన్ నాయకులు క్ష్మీనారాయణ, కే ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం భారీగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బ్యాంకులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను బంద్ చేయించి సమ్మెకు సహకరించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి దిగువ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నూతన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, మండల నాయకులు రామచంద్ర, అంగాన్ వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి శోభ రాణి, రామతులసి, పంచాయతీ కార్మికులు గౌస్ , ఆదినారాయణ, నాయకులు సాధా శివ రెడ్డి, నరసింహ , నారయణప్ప తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : సిఐటియు నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆధ్వర్యంలో స్థానిక సచివాలయ కార్యాలయం నుండి కదిరి హిందూపురం ప్రధాన రహదారి, అంబేద్కర్ సర్కిల్ మీదుగా వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు, మానవహారం నిలబడి కార్మిక ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణ, మండల కన్వీనర్ కుల్లాయప్ప, అంగనవాడి యూనియన్ నాయకులు ఆశీర్వాదమ్మ ,మణిమాల ,వరలక్ష్మి, ఆదిలక్ష్మి, షమీం, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్ఐసి సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి కార్యాలయం ఎదుట కార్మికులు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె పిలుపుమేరకు సమ్మె లో ఎల్ఐసి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాసులు, అన్నపూర్ణ, హేమావతి, రఘునాథ్ రెడ్డి,రామకృష్ణ, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బుధవార నిర్వహించిన సమ్మె మండలంలో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గోవిందు, రంగమ్మ, సిఐటియు నాయకులు రంగమ్మ, అంగన్వాడి వర్కర్లు కమలమ్మ, లక్ష్మీదేవి, అరుణ, సుజాత, పద్మావతి, ఆశా వర్కర్లు శ్యామలమ్మ, అరుణమ్మ, రమణమ్మ, మల్లికార్జున రామయ్య రామంజి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిర్వహించిన సమ్మె మండలంలో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో సిఐటియు, అంగన్వాడీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె విజయవంతమైంది. ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ నాయకులు ధనమ్మ, రూప, గౌరమ్మ, శశికళ, శివమ్మ, ఆశా యూనియన్ నాయకులు రాధమ్మ, పద్మ, మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్లో సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ, పైపల్లి గంగాధర్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు, ఆశాలు, మున్సిపల్ కార్మిక నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 8 గంటల పని విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి వాటర్ సప్లై యూనియన్ నాయకుడు మధు, అంగన్వాడి నాయకురాలు సుజాతమ్మ, ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు చెన్న కష్ణమ్మ, మున్సిపల్ కార్మికులు రామయ్య, పెద్దన్న, నాగార్జున, అవుట్సోర్సింగ్ కార్మికులు రమణ, రమేష్, రాందాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



చిలమత్తూరులో ర్యాలీ



ధర్మవరంలో ఆర్టీసీ కార్మికులు ఎర్రబాడ్జీలతో నిరసన



గుడిబండలో మానవహారం



మడకశిరలో ర్యాలీ



నల్లచెరువులో నిరసన ర్యాలీ



నంబులపూలకుంటలో నిరసన ప్రదర్శన



పరిగిలో నిరసన ప్రదర్శన



ఓబులదేవరచెరువులో ర్యాలీ



తలుపులలో మానవహారం



కొత్తచెరువులో ర్యాలీ



తనకల్లులో మానవహారం



తాడిమర్రిలో ఆందోళన



హిందూపురంలో నిరసన ప్రదర్శన



పుట్టపర్తిలో నిరసన ర్యాలీ



పెనుకొండలో ర్యాలీ



సోమందేపల్లిలో మానవహారం



బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - తలుపుల

మండల పరిధిలోని గుండువారి పల్లి గ్రామానికి చెందిన ఉడుములు కుర్తి అశోక్ కుమార్‌కి మంజూరైన రూ10 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శాసనసభ్యులు కందికుంట ప్రసాద్, మాజీ సర్పంచ్ మడక రామ్మోహన్, టిడిపి తలుపుల ప్రధాన కార్యదర్శి జయచంద్ర బాధితుడి తండ్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకుల పరిశీలన

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల పరిధిలోని మాగే చెరువు, చాకర్లపల్లి లో గల నీటి ట్యాంకులను ఎంపీడీవో వెంకటలక్ష్మి బుధవారం పరిశీలించారు. నీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలని,ట్యాంకులు చుట్టూ ఉన్న చెట్లు, అపరిశుభ్రతను తానే దగ్గర ఉండి తొలగింప జేశారు, అదేవిధంగా మాగే చెరువులో నిర్మాణ దశలో ఉన్న ట్యాంకును పరిశీలించారు, సమీపంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లి తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

ప్రజాశక్తి। రొద్దం

రొద్దం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి రమా బుధవారం వార్షిక తనిఖీ చేపట్టినట్లు గ్రంథాలయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన చెప్పారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలంలోని తలమర్లవాండ్ల పంచాయతీ గురుజోన వాండ్ల పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త విజయ్ కుమార్ గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బాధితులను పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

కాలనీ సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు మోతుకుపల్లి పద్మావతి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను కోరారు. ఆ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చంద్రమోహన్ నేతృత్వంలో కాలనీవాసులు చైర్మన్, కమిషనర్లను కలిసి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన కమిషనర్, చైర్మన్లు త్వరలోనే ఆ వార్డులో సిమెంట్ రహదారులు, కాలువలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మేరకు నీటి కొళాయిల పైప్ లైన్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సూర్యప్రకాష్, మాధవరెడ్డి, బాబిరెడ్డి, బషీర్, సంపత్ కుమార్, భోజిరెడ్డి, తిరుపాల్, రమేష్, ప్రశాంత్, భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



రొద్దంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

'సుపరిపాలనలో తొలిఅడుగు'లో టిడిపి నాయకులు

ప్రజాశక్తి - రొద్దం

ప్రజా సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని మండల నాయకులు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్నిమండలంలోని ఎల్ జి బి నగర్, కందుకూర్లపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాధవ నాయుడు, రామకృష్ణ, చిన్నప్పయ్య, చంద్రమౌళి, టైలర్‌ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండల పరిధిలోని గునేమోరుభాగల్ గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి బాలేపల్లి రాజు, దాదాపీర్, రంగనాథ్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి : పరిగి మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ సర్పంచి బాలాజీ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి మాజీ ఎంపీటీసీ సోమప్ప మారుతిప్రసాద్ లక్ష్మణరావు నాగభూషణం శ్రీనివాసులు చెన్నకేశవరెడ్డి శాసనకోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి : మండల పరిధిలోని పెద్దకోట్ల రెవెన్యూ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ కొడిదెల సాయి ప్రసాద్, డీలర్ మద్దినేని శ్రీనివాసులు, సాంబ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని 117 వార్డులో టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికర సమితి కన్వీనియర్ విఎం పాండురంగప్ప, నాయకులు నారాయణ, నాగరాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తనయుడు సందేశ్ మోక్షజ్ఞ బుధవారం రొళ్ల మండలం కాకి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంటల బీమాకు నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - మడకశిర

మండల పరిధిలోని గంగులవారిపాల్యం , గోవిందాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగను జులై నెల ఆఖరు వరకు సాగు చేయవచ్చని తెలిపారు. అలాగే పంటలబీమాపై రైతులకు అవగాహన కల్పించారు. సత్య సాయి జిల్లాలో వాతావరణ ఆధారిత బీమా లో వేరుశనగ, ప్రత్తి, దానిమ్మ, టమోటా మరియు చీనీ పంటలు అమలవుతున్నట్లు తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తెసుకున్న వారు జులై 15 వ తేదీలోపు బ్యాంకులను సంప్రదించి పంటల బీమా చేసుకావాలన్నారు.

గుడిబండ : మండల పరిధిలోని మొరుబాగల్, తాళికేర, గునేమోరుబాగల్ మరియు యస్ రాయపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. బ్యాంకులో పంట రుణాలు తీసుకున్న వారు జులై 15 వ తేదీలోపు బ్యాంకులను సంప్రదించి పంటలబీమాలో నమోదు చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు.

ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ



ధర్మవరంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఉద్యోగులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని డిఎఒ ఏకతిజున్ కుప్రా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీవో మహేష్ ఆదేశాల ప్రకారం ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ నెలలో 8వ, 9వ, 10వ, 11వ, 15వ,16 వ తేదీలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బ్యాచ్ కి 50 మంది చొప్పున ఆరు బ్యాచుల ప్రకారం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బిఎల్ఓ లకు శిక్షణా తరగతులయందు ఆన్లైన్ ద్వారా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తహశీల్దార్ ఈశ్వరయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, ఎన్నికల కార్యాలయ ఆపరేటర్లు,50 మంది బిఎల్ఓలు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : బూత్‌లెవల్ లో ఓటర్ జాబితాను సిద్ధం చేసే విషయంలో విధులు సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో వివిఎస్ శర్మ బూత్ లెవల్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. బుధవారంకదిరి ఆర్డీవో కార్యాలయం నందు జాతీయస్థాయి బూత్ లెవెల్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ శిక్షణ ఈనెల 16 వరకు నిర్వహించనున్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో అధ్యక్షతన కదిరి అసెంబ్లీ నియోజకవర్గం లోని బూత్ లెవెల్ అధికారులకు విధులపై శిక్షణ, ఓటరు నమోదు మరియు ఓటర్ జాబితా నవీకరణ నందు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రత్యేక సమ్మరీ రివిజన్ పై అవగాహన, ఇంటింటి సర్వేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మురళీకృష్ణ, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ కె.ఈశ్వర ప్రసాద్, డిటి ఆర్.రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ ఎస్పీ.విజయ్ కుమార్ మరియు ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా సబ్ జూనియర్స్ ఫుట్‌బాల్ జట్టుకు 'పురం' క్రీడాకారులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం యునైటెడ్ ఫుట్ బాల్ క్లబ్ కు చెందిన ఏడుగురు క్రీడాకారులు శ్రీ సత్య సాయి జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ జట్టు కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హిందూపురం యునైటెడ్ ఫుట్ బాల్ క్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.శేఖర్, ప్రోగ్రామ్ డైరెక్టర్ మహమ్మద్ సలీమ్ హర్షం వ్యక్తం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.శేఖర్ మాట్లాడుతూ, ఎంపికైన క్రీడాకారులు మదనపల్లి లో ఈ నెల 11వ తేదీన జరిగే జోనల్ స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా, క్లబ్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం ఇదే కేటగిరిలో జీవీ వైద్విత హరిణీ హిందూపురం యునైటెడ్ ఫుట్ బాల్ క్లబ్ నుండిఆంధ్ర రాష్ట్ర జట్టు కి ప్రాతినిధ్య వహించిందని ఆయన క్రీడాకారులకు గుర్తు చేశారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతోపాటు కోచ్ వెంకటేష్ కు శు భాకాంక్షలు తెలిపారు.

పీర్ల ఊరేగింపులో ఘర్షణ

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా మంగళవారం రస్తా వివాదంలో ఇరువర్గాలు ఘర్షణ పడగా వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ మారుతి శంకర్ తెలిపారు. నారాయణపురం గ్రామం మధ్యలో బండ్లపల్లి కి వెళ్లే రహదారి విషయంలో రెండు వర్గాలవారు ఘర్షణపడి తీవ్రంగా దూషించుకున్నారన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలో మొహరం పండుగలో కొందరు యువకులు దళిత యువకుడి పై దాడి చేయడంతో ఫరుక్, అర్జున్, చరణ్ తేజ్, సాయి అనే నలుగురు యువకులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం మలగూరు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు నరసింహులు అనే వ్యక్తిపై దాడి చేసి పరారైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సోమందేపల్లి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నరసింహులు తన సొంత పనుల నిమిత్తం మరో ఇద్దరితో కలిసి హిందూపురం పట్టణానికి వచ్చాడు. పనులు పూర్తి చేసుకుని నరసింహులతో పాటు మరో ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంలో తిరిగి తన సొంత ఊరికి వెళుతూ ఉండగా మలగూరు రైల్వే స్టేషన్ సమీపంలో వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనంలో ముగ్గురు మలగూరు ఎంత దూరం ఉందని అడుగుతు వెనక కూర్చున్న నరసింహులపై దాడి చేశారు. దీంతో తలకు స్వల్ప గాయాలు అయినాయి. ఇది గమనించిన మరో ఇద్దరు వారిని పట్టుకోవడానికి ప్రయత్నం చేసినప్పటికీ వారు పారిపోయారు. గాయపడిన నరసింహులు హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఈ సంఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-హిందూపురం

అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేసి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. హిందూపురం పట్టణ పరిధిలోని మేళాపురం క్రాస్ లో దాసరి భరత్ కుమార్ అనే వ్యక్తి నుండి బెంగుళూరు విస్కీ 60 మద్యం బాటిళు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అదే విధంగా లేపాక్షి మండలంలో గంగప్ప అనే వ్యక్తి ఆరు లీటర్ల కల్తీ కల్లు తయారు చేసి విక్రయిస్తుండగా అతనిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే చంద్ర శేఖర్ అను వ్యక్తి వద్ద 10 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ముగ్గురుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అనారోగ్యంతో వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి - బత్తలపల్లి

మండలంలోని రోడేకండ్ల గ్రామానికి చెందిన వైసిపి మండల ఉపాధ్యక్షులు వ్యాల్ల పెద్దయ్య తండ్రి ఎరికిలప్ప (85) అనారోగ్యంతో బుధవారం మతి చెందాడు. సమాచారం అందుకున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, మాజీ సర్పంచు కప్పల నారాయణస్వామి. నాయకులు రాంభూపాల్‌రెడ్డి, తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులతో పాటు మండల ఉపాధ్యక్షులు బ్యాల పెదయ్యను పరామర్శించారు.